Andhra Jyothi — Dt:- 09.01.2014

# మెట్రో మానియా...

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ: నగరానికి తలమానికంగా మారనున్న మెట్రోరైలు సందడి ముందుగానే మొదలైంది. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన మెట్రో నమూనా బోగీని చూడడానికి సందర్శకులు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. అదే విధంగా మెట్రో రైలు నమూనా చిత్రపటాన్ని చూడడానికి సందర్శకులు పోటీ పడుతుండడం విశేషం. మెట్రో బోగీని సందర్శించి దాని ప్రత్యేకతల గురించి ఆరా తీస్తున్నారు. ఈ స్టాల్ ఎంట్రెన్స్‌లోనే ఉండడంతో ప్రతి రోజు ఎగ్జిబిషన్ మొదలైనప్పటి నుంచి ముగిసే దాకా సందర్శకులతో కిటకిటలాడుతోంది.





## వి ఆర్ వెయిటింగ్ ఫర్ మెట్రో రైల్



మెట్రో రైలు ఎప్పుడెప్పుడు పట్టాలెక్కుతుందా అని ఎదురుచూస్తున్నాం. నగర ప్రజల్ని ట్రాఫిక్ నరకం నుంచి తప్పించాలంటే మెట్రోరైలు సేవలు ఎంతో అత్యవసరం. మెట్రో నమూనా బోగి ఎంతో బాగుంది. అధునాతన టెక్నాలజీని జోడించి తయారు చేయడం వల్ల ఎంతో ఉపయోగకరంగా కూడా ఉంది. మెట్రో పనులలో **జాప్యం** చేయకుండా త్వరగా పూర్తి చేస్తే బాగుంటుందని కోరుకుంటున్నాం.

-శ్రీనివాస్ ఉద్యోగి